చేపపిల్లలు పంపిణీ చేస్తున్న రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, నాయకులు

కుల వృత్తిదారులకు ఉపాధి కల్పిస్తాం

- మంత్రి పొన్నం ప్రభాకర్
- ఎల్ఎండీలో చేప పిల్లల విడుదల

కరీంనగర్ రూరల్, అక్టోబర్ 3 : కుల వృత్తిదారులకు ఉపాధి కల్పిసామని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. గురువారం ఫిషరీష్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ అధ్యక్షతన ఎల్ఎండీ లేక్ పోలీస్ స్టేషన్ వద్ద జలాశయంలో వంద శాతం సబ్సిడీతో చేప పిల్లలు విడుదల చేశారు. అంతకు ముందు డ్యాం గంగమ్మ తల్లికి పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చేపపిల్లల పంపిణీ కొంత జాప్యం జరిగిన మాట వాస్తవమేనన్నారు. ఎల్ఎండీలో 60 లక్షల చేప పిల్లలకు కెపాసిటీ ఉందని తెలిపారు. రాష్ట్రంలోని 29 వేల చెరువుల్లో చేపపిల్లలు వేస్తామని, చేపల కొనుగోలుకు సంబంధించిన ప్రక్రియ చేపడుతామని చెప్పారు. ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ మాట్లాడుతూ చేప పిల్లలు పంపిణీ సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ వల్లే సాధ్యమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మేయర్ వై సునీల్‌రావు, ఫిషరీస్ కమిషనర్ ప్రియాంక ఆల, కలెక్టర్ పమేల సత్పతి, మత్స్య పారిశ్రామిక సంఘం జిల్లా చైర్మన్ పిట్టల రవీందర్, వైస్ చైర్మన్ పెసర కుమారస్వామి, కాంగ్రెస్ పార్లమెంట్ నేత వెలిచాల రాజేందర్‌రావు, కరీంనగర్ నియోజక వర్గ ఇన్‌చార్జి పురుమల్ల శ్రీనివాస్, చొప్పరి జయశ్రీ, హుజూరాబాద్ ఇన్‌చార్జి ప్రణవ్ పాల్గొన్నారు.

ఫ్లెక్సీపై రగడ

కార్యక్రమానికి ముందు మత్స్యశాఖ అధికారుల తీరుపై ఫిషరీస్ సంఘం జిల్లా చైర్మన్ పిట్టల రవీందర్, వైస్ చైర్మన్ పెసరి కుమారస్వామి అందోళన వ్యక్తం చేస్తూ స్టేజీపై కట్టిన ఫ్లెక్సీని తొలగించడంతో రగడ చోటుచేసుకుంది. అధికారిక ఫ్లెక్సీలో వారి ద్దరి ఫొటోలు, పేర్లు లేకుండా రాష్ట్ర ఫిషరిస్ చైర్మన్ మెట్టు సాయికుమార్ ఫొటో చిన్నగా ముద్రించడంతో గొడవ మొదలైంది. అయితే, మంత్రి వచ్చే సమయంలో ఈ పరిస్థితి సరికాదని, సొసైటీ చైర్మన్‌తో రెండు ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తామని అధికారులు తెలిపారు. తర్వాత స్టేజీపై రెండు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో అందోళన విరమించారు.

కాంగ్రెస్ నాయకులది మరో గోల

మంత్రి శ్రీధర్‌బాబు పక్కన నగర మేయర్ ఫొటో ఫ్లెక్సీపై ముద్రించడం, సంఘం చైర్మన్ ఫ్లెక్సీలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఫొటో పెద్దగా ఉండడంతో అధికారుల తీరుపై కాంగ్రెస్ నాయకులు పెదవి విరిచారు. ఫ్లెక్సీలో ప్రొటోకాల్ పాటించలేదని ఆందోళన వ్యక్తం చేశారు.

అల్ఫోర్స్ బాలికల కళాశాలలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న నరేందర్ రెడ్డి, విద్యార్థినులు

అమ్మవారి వద్ద పూజలు చేస్తున్న మేయర్ వై సునీల్ రావు

అట్టహాసంగా అటుకుల బతుకమ్మ సంబురాలు

- మండపాల్లో కొలువుదీరిన అమ్మవారు
- ప్రారంభమైన దాండియా సంబురాలు

కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 3 : జిల్లా కేంద్రంలో రెండో రోజూ అటుకుల బతుకమ్మ సంబురాలు అట్టహాసంగా సాగాయి. అలాగే, శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా అమ్మవారు ఆయా మండపాల్లో కొలువుదీరగా, పెద్ద సంఖ్యలో భవానీ దీక్షలు స్వీకరించారు. ఈ క్రమంలో నగరంలోని పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. దీనిలో భాగంగా, భగత్‌నగర్‌లో నిర్వహించిన వేడుకల్లో నగర మేయర్ వై సునీల్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అలాగే, బతుకమ్మ సంబురాల్లో భాగంగా రెండో రోజు, కొత్తపల్లిలోని అల్ఫోర్స్ బాలికల జూనియర్ కళాశాలలో అటుకుల బతుకమ్మ వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. దీనిలో భాగంగా, తీరొక్క పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి, గౌరమ్మలను తయారు చేసి భక్తిశ్రద్ధలతో ఆటలు ఆడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడారు. దేవతలను పూలతో పూజిస్తారని అదే పూలను దేవతలుగా పూజించే గొప్ప సంస్కృతి మనదన్నారు. అలాగే, ట్రినిటీ జూనియర్ బాలికల జూనియర్ కళాశాలలో రెండో రోజు నిర్వహించిన వేడుకల్లో కళాశాల ఫౌండర్ చైర్మన్ దాసరి మనోహర్ రెడ్డి ప్రారంభించి, బతుకమ్మ, దసరా ప్రాశస్త్యంపై వివరించారు. ఇందులో విద్యార్థునులు భక్తిశ్రద్ధలతో బతుకమ్మ ఆటలు ఆడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ట్రినిటీలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న ప్రిన్సిపాల్, విద్యార్థులు

దాండియా సందడి..

జిల్లా వ్యాప్తంగా శరన్నవరాత్రోత్సవాలు ప్రారంభం కాగా, పలు మండపాల వద్ద దాండియా సందడి నెలకొంది. ఈ క్రమంలో నగరంలోని మహాశక్తి ఆలయంలో ఏర్పాటు చేసిన దాండియా ప్రాంగణంలో పెద్దా, చిన్నా తేడా లేకుండా హాజరై సందడి చేశారు.

కోర్టుచౌరస్తా : బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న జిల్లా జడ్జి ప్రతిమ, మహిళా

మారుతీనగర్: దుర్గామాత పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

అందుబాటులో ధరల్లో ఆభరణాలు

సిరి పెరల్స్ అండ్ జువెల్లర్స్ ప్రారంభం

విద్యానగర్, అక్టోబర్ 3 : దశాబ్ద కాలంగా వరంగల్, హైదరాబాద్‌లో వినియోగదారుల మన్ననలు పొందుతూ అందుబాటు ధరల్లో అత్యాధునిక డిజైన్లు అందిస్తున్న సిరి జువెల్లర్స్ మూడో శాఖను కరీంనగర్‌లో ప్రారంభించడం గర్వంగా ఉందని సిరి పెరల్స్ అండ్ జువెల్లర్స్ షాపు నిర్వాహకుడు శనం సత్యం అన్నారు. గురువారం నగరంలోని రాజీవ్‌చౌక్‌లో ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచి ఎదురుగా సిరి పెరల్స్ అండ్ జువెల్లర్స్ దుకాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోల్డ్, డైమండ్, సిల్వర్ లైట్‌వెయిట్ జూవెల్లర్స్, కస్టమైజ్డ్ జూవెల్లర్స్‌ను వినియోగదారుల కోరిక మేరకు తయారు చేసి, అందించనున్నట్లు తెలిపారు. రాబోయే పండుగల సందర్భంగా ఆకర్షణీయ ధరలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

సిరి పెరల్స్ జూవెల్లర్స్‌ను ప్రారంభిస్తున్న శనం సత్యం

ఉల్లిగడ్డలు బ్లాక్ మార్కెట్‌కు తరలకుండా చర్యలు తీసుకోవాలి

విద్యానగర్, అక్టోబర్ 3 : రాయితీ ఉల్లిగడ్డలు బ్లాక్ మార్కెట్‌కు తరలకుండా చర్యలు తీసుకోవాలని దళిత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, న్యాయవాది కనకం వంశీ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. అనంతరం డీఆర్‌వోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలకు నిత్యావసర వస్తువులను రాయితీతో అందించే పథకంలో భాగంగా నేషనల్ అగ్రికల్చర్‌కో ఆపరేటింగ్ మార్కెటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో విక్రయించాల్సి ఉండగా, అధికారులు గుత్తేదారులకు అప్పగించడంతో జిల్లాకు సంబంధించిన రాయితీ ఉల్లిగడ్డలు వందలాది టన్నులు నల్లబజారుకు తరలివెళ్తున్నాయన్నారు. ఉల్లిగడ్డలను బ్లాక్ చేసిన వ్యక్తులపై, సంస్థలపై విక్రయించిన ట్రేడర్స్‌పై చర్యలు తీసుకొని వారి లైసెన్స్‌లు రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నేరెల్ల రవీందర్, జిల్లా కన్వీనర్ రేణికుంట బాపురాజు, పట్టణ అధ్యక్షుడు తడగొండ రాజేశ్ పాల్గొన్నారు.

డీఆర్‌వోకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ రాములు

వీణవంక/కరీంనగర్ రూరల్, అక్టోబర్ 3: గ్రామాల్లో మీషన్ భగీరథ తాగునీటి సరఫరాపై పంచాయతీ కార్మికులకు ఇస్తున్న శిక్షణ సద్వినియోగం చేసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ రాములు సూచించారు. గురువారం కరీంనగర్ మండల పరిషత్ కార్యాలయ సమావేశ హాల్‌లో కరీంనగర్, కొత్తపల్లి, మండలాల్లోని పంచాయతీ కార్మికులకు నిర్వహిస్తున్న నాలుగు రోజుల శిక్షణ తరగతుల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఈ రాములు మాట్లాడుతూ పంచాయతీ వారీగా ఎంపిక చేసిన కార్మికులు నీటి సహాయకులుగా విధులు నిర్వహించాలన్నారు. భగీరథ నీటిని సక్రమంగా సరఫరా చేసి, బాధ్యత సహాయకులపైన ఉందని తెలిపారు. బోరువెల్, విద్యుత్ మోటర్ మరమ్మతులు, పైపుల లీకేజీ, మరమ్మతుల తదితర అంశాలపైన కార్మికులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈఈటీ టీ అంజన్‌రావు, డీఈ శ్రీనివాస్, అనుష, వినయ్, ప్రసన్న పాల్గొన్నారు. వీణవంక, మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో గ్రామ తాగునీటి సహాయకులకు శిక్షణ ప్రారంభించారు. గ్రిడ్ డిప్యూటీ ఈఈ బాలరాజు, ఏఈఈ ఆర్‌డబ్ల్యూఎస్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన ..

కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 3 : సౌత్ ఇండియా సదరణ్ డ్రామా ఫెస్టివల్ కోసం కరీంనగర్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ డ్రామా పోటీల్లో జిల్లా కేంద్రంలోని మంకమ్మతోట పారమిత ఉన్న త పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన నాట కం ప్రథమ స్థానం కైవసం చేసుకోగా, విద్యార్థులను కలెక్టర్ పమేలా సత్పతి అభినందించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలాజీ తెలిపారు. విద్యార్థులతో పాటు పారమిత విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు , డైరెక్టర్ హనుమంతరావు, డైరెక్టర్లు ఉన్నారు.

ప్రారంభమైన ఓపెన్ పరీక్షలు

కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 3 : ఓపెన్ స్కూల్ పదో తరగతి, ఇంటర్ పరీక్షలు జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైనట్లు కరీంనగర్ విద్యాశాఖ అధికారి జనార్దన్ రావు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ చల్వాజీ నాగేశ్వర్ రావు గురవారం తెలిపారు. దీనిలో భాగంగా, మొదటిరోజు ఉదయం 76.5 శాతం, మధ్యాహ్నం 75 శాతం హాజరు నమోదైనట్లు వివరించారు.

బాధిత కుటుంబానికి సాయం

తిమ్మాపూర్ రూరల్, అక్టోబర్ 3 : మండలంలోని మొగిలిపాలెం గ్రామానికి చెందిన కాల్వ సుమలత ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. బాధిత కుటుంబ సభ్యులకు గ్రామస్తులు అండగా నిలిచి రూ. 78.800 సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రమణారెడ్డి, నాయకులు ఎలకపల్లి సంపత్, లింగయ్య, రవి, మల్లయ్య, శ్రీనివాస్, కేశవులు, రజాక్, మహేశ్, సంపత్, మల్లేశ్, విజయ్, శ్రవణ్, మల్లేశ్, పోచయ్య, చంద్రయ్య పాల్గొన్నారు.

'ఎలా.. మర్డర్ 2' ట్రైలర్ విడుదల

కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 3 : మా విలేజ్ మూవీస్ బ్యానర్‌పై సీనియర్ జర్నలిస్ట్ అయిలు రమేశ్ దర్శకత్వంలో కే శ్రీనివాస్ యాదవ్ నిర్మించిన 'ఎలా.. మర్డర్ 2' సస్పెన్స్ థ్రిల్లర్ మూవీ ట్రైలర్‌ను గురువారం కరీంనగర్ ఆర్డీవో మహేశ్వర్ ఆధ్వర్యంలో విడుదల చేశారు. దర్శకుడు అయిలు రమేశ్, నిర్మాత నటుడు శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పంటల నమోదు పరిశీలన

గన్నేరువరం, అక్టోబర్ 3 : మండల కేంద్రంలో వానకాలంలో సాగు చేసిన పంటల నమోదును ఏడీఏ శ్రీధర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు వేదికలో పంటలనమోదు, ఎరువుల దుకాణాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి, ఏఈవో ప్రశాంత్ పాల్గొన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్ట్

రాంనగర్ అక్టోబర్ 3: నగరంలోని గిద్దపెరమాండ్ల ఆలయ ఆవరణలో గురువారం పేకాట ఆడుతున్న ఆరుగురిని వన్ టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ. 13,250 నగదును స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిలో రాంపూర్‌కు చెందిన పట్నం శ్రీనివాస్, సుద్దాల శ్రీనివాస్, పీ సంపత్, గాజుల కర్ణాకర్, సదానందం ఉన్నారు. వీరిని కోర్టులో హాజరు పరచనున్నట్లు వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ కోటేశ్వర్ తెలిపారు.

ఏసీటీవోలకు గెజిటెడ్ హోదా కల్పించాలని..

కొత్తపల్లి, అక్టోబర్ 3 : వాణిజ్యపన్నుల శాఖలో పని చేస్తున్న ఏసీటీవోలకు గెజిటెడ్ హోదా కల్పించాలని కోరుతూ తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ ముజాహిద్ హుస్సేన్ మంత్రి శ్రీధర్‌బాబుకు గురువారం హైదరాబాద్‌లోని ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. అలాగే వాణిజ్య పనుల శాఖలో ప్రమోషన్లు, బదిలీలు వెంటనే ప్రారంభించేలా చూడాలని విన్నవించారు. ఈ సందర్భంగా మంత్రి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ప్రభాకర్, ప్రవీణ్‌కుమార్, శ్రీనివాస్, శర్మ, అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

స్టేడియం అభివృద్ధికి కృషి చేస్తా

కార్పొరేషన్, అక్టోబర్ 3 : తనను ఎమ్మెల్సీగా గెలిపిస్తే అంబేద్కర్ స్టేడియం అభివృద్ధికి కృషి చేస్తానని మాజీ మేయర్ రవీందర్‌సింగ్ అన్నారు. గురువారం ఉదయం అంబేద్కర్ స్టేడియంలో వాకర్స్‌ను కలుసుకొని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వాకర్స్ ఆయనను సన్మానించి రూ.10,116 విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేడియంలో ఒక లైబ్రరీని మొట్టమొదటి నిధులతోనే మంజూరు చేస్తానన్నారు. ప్రతి పట్టభద్రుడికి ఒక్క రూపాయికే హెల్త్ ఇన్సూరెన్స్ పథకాన్ని తీసుకువస్తానన్నారు. మాజీ కార్పొరేటర్ సాదవేణి శ్రీనివాస్, నాయకులు హరిప్రసాద్, కెమసారం తిరుపతి, రమణారెడ్డి, పెంచాల కిషన్‌రావు పాల్గొన్నారు.

జమిలీ ఎన్నికల అమోదం సరికాదు

కలెక్టరేట్, అక్టోబర్ 3 : జమిలీ ఎన్నికల విధానాన్ని కేంద్ర కేబినెట్ ఆమోదించడం సరికాదని, మైనార్టీస్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ అప్సర్ అన్నారు. గురువారం నగరంలోని ఆ సంఘం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ 2029 నుంచి ఒకే దేశం-ఒకే ఎన్నిక అనే విధానాన్ని కేంద్ర ప్రభుత్వం కేబినెట్‌లో ప్రవేశపెట్టి, అమోదించుకోవడం ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమని మండిపడ్డారు. దేశంలోని ప్రతిపక్ష పార్టీలన్నీ జమిలీ విధానాన్ని వ్యతిరేకిస్తున్నా, బీజేపీ ఆధ్వర్యంలోని ఎన్డీఏ ప్రభుత్వం మొండిగా ముందుకెళ్తుండడం దారుణమని ధ్వజమెత్తారు. ఈ సమావేశంలో సయ్యద్ సలీం, వాజిద్, అక్తర్‌పాషా, సిరాజుద్దీన్, మహ్మద్ ఇర్ఫాన్, సులేమాన్ పాల్గొన్నారు.

దుర్శేడ్‌లో ఉచిత వైద్య శిబిరం

కరీంనగర్ రూరల్, అక్టోబర్ 3 : మండలంలోని దుర్శేడ్‌లో ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యుడు శ్రావన్‌రావు 115 మంది పిల్లలకు వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్లోరెట్స్ పిల్లల దవాఖాన వైద్య బృందం సభ్యులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

కలెక్టరేట్, అక్టోబర్ 3 : ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు సత్వరమే పరిష్కరించాలని, తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మాలోత్ రవీందర్‌నాయక్ డిమాండ్ చేశారు. గురువారం నగరంలోని ముకరంపురలోని ఆ సంఘం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన వార్షిక సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన భరోసా అటకెక్కించిందని ఆరోపించారు. అనంతరం వార్షిక నివేదికను కార్యదర్శి మహబూబ్ పాషా చదివారు. సంఘ నాయకులు మాటూరి గోపి, రాము, శ్రీనివాస్, విష్ణుమూర్తి, వెంకటేశ్వర్లు, జుమ్లానాయక్, సైదులు, రమేశ్, చింతపండు శ్రీనివాస్ పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతతో వ్యాధులకు దూరం

శంకరపట్నం, అక్టోబర్ 3 : వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల శుభ్రత పాటించి వ్యాధులకు దూరంగా ఉండాలని పీహెచ్‌సీ వైద్యాధికారి శ్రావణ్‌కుమార్ తెలిపారు. గురువారం అంబాల్‌పూర్ గ్రామంలో ఇటీవల ఒకరికి డెంగీ పాజిటివ్ రావడంతో డ్రైడే కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామస్తులకు పలు ఆరోగ్య జాగ్రత్తలు వివరించారు. సబ్ యూనిట్ అధికారి మల్లయ్య, హెల్త్ సూపర్‌వైజర్ సరోత్తంరెడ్డి, మలేరియా సిబ్బంది పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన

వీణవంక, అక్టోబర్ 3: మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణలో గురువారం రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో కళాజాతా ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఎయిడ్స్ నాలుగు విధాలుగా సోకుతుందని, దాని నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నటరాజ్ కళాబృందం ప్రజలకు వివరించారు. నాగరాజు నాయక్, శంకర్, నవ్య, రవి పాల్గొన్నారు.

అర్కండ్లలో హెల్త్ సర్వే

శంకరపట్నం, అక్టోబర్ 3 : మండలంలోని అర్కండ్ల గ్రామంలో అధికారులు గురువారం హెల్త్ సర్వే నిర్వహించారు. ఫైలట్ ప్రాజెక్టులో భాగంగా అధికారులు శంకరపట్నం మొత్తం గ్రామంలో 171 హౌస్ హోల్డర్స్ ఉండగా, అధికారులు నాలుగు బృందాలుగా ఏర్పడి గురువారం నుంచి ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారు. కుటుంబ యజమాని, సభ్యుల వివరాలు, తదితర అంశాలను పొంది పరిచిడాటాను ప్రత్యేక పోర్టల్‌లో ఎంట్రీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. తహసీల్దార్ భాస్కర్, ఎంఏవో వెంకటేశ్, ఇన్‌చార్జి ఎంపీడీవో ప్రభాకర్, పీఆర్ ఏఈ మల్లేశం ఆధ్వర్యంలో నాలుగు బృందాలుగా ఏర్పడి గ్రామంలో మొదటి రోజు సర్వే నిర్వహించాయి.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 3 : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో సీఎం రేవంత్ రెడ్డి విఫలమయ్యారని, విద్యాశాఖ తన వద్దే పెట్టుకొని మరీ వైఫల్యం చెందారని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి ఆరోపించారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు గడుస్తున్నా విద్యావ్యవస్థలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నచందంగా తయారయ్యిందని అసహనం వ్యక్తం చేశారు. విద్యా రంగ సమస్యల పరిష్కారంలో చర్యలు తీసుకోకుంటే ఆందోళనలకు వెనుకాడమని స్పష్టం చేశారు.

కొనసాగుతున్న ధ్రువపత్రాల పరిశీలన

కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 3 : డీఎస్సీ 2024 ద్వారా 245 పోస్టులకు ఎంపిక చేయబడిన మెరిట్ అభ్యర్థులకు ధ్రువతాప్రల పరిశీలన జిల్లా కేంద్రంలోని మంకమ్మతోట ధనగర్‌వాడి పాఠశాలలో కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో గురువారం సర్టిఫికెట్ పరిశీలనకు 587 అభ్యర్థులకు 328 అభ్యర్థులు హాజరైనట్లు ఆయన వివరించారు. మిగతా అభ్యర్థులు అక్టోబర్ 5, 2024లోపు ధ్రువపత్రాలు పరిశీలన పూర్తి చేసుకోవాలని డీఈవో జనార్దన్ రావు సూచించారు.

ధాన్యం సేకరణ కేంద్రాల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి

కలెక్టరేట్, అక్టోబర్ 3 : వరి ధాన్యం సేకరణ కేంద్రాల ఏర్పాటు, కేంద్రాల్లో సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లపై, డీఎస్సీ సర్టిఫికెట్లు పరిశీలన, నియామక ఉత్తర్వులపై గురువారం ఆయన సచివాలయం నుంచి కలెక్టర్, ఇతర అధికారులతో వీడియోకాన్ఫరెన్స్‌లో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈసీజన్ నుంచే సన్న బియ్యానికి బోనస్ ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ప్రతి క్వింటాల్‌కు అదనంగా రూ. 500 అందజేయనున్నట్లు వెల్లడించారు. డీఎస్సీ 2024లో ఎంపికైన అభ్యర్థులకు దసరాలోగా నియామక పత్రాలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కలెక్టర్ పమేలా సత్పతి, సీపీ అభిషేక్ మహంతి, అదనపు కలెక్టర్లు ప్రపుల్ దేశాయ్, లక్ష్మికిరణ్, పలు శాఖల అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

న్యాయవాదిపై దాడిని ఖండిస్తూ నిరసన

హుజూరాబాద్ టౌన్, అక్టోబర్ 3: హైదరాబాద్‌లోని సిటీ సివిల్ కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న ఖలీంపై సెప్టెంబర్ 28న మాదన్నపేట పోలీసుల దాడిని ఖండిస్తూ హుజూరాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం కోర్టు ఆవరణలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ సెక్రటరీ మట్టెల తిరుపతి మాట్లాడుతూ న్యాయవ్యవస్థను, న్యాయవాదులను కించపరుస్తూ పోలీసులు మాట్లాడిన తీరును ఆయన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఖలీంపై పరుష పదజాలంతో మాట్లాడి దాడి చేసిన పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. న్యాయవాదుల మీద జరుగుతున్న దాడులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే న్యాయవాదుల రక్షణ కోసం చట్టం కూడా వెంటనే అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు లింగారెడ్డి, భూమిరెడ్డి,అరుణ్ కుమార్, నర్సింహాస్వామి, శ్రీనివాస్, లింగమూర్తి, భానుకిరణ్, రాజేందర్, మురళి, మౌనిక, సౌమిత్ర, హరిహరన్, కల్యాణ్, కుమార్, ఆస్మిన్ పాల్గొన్నారు.

కోర్టు ఎదుట నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

ప్లాస్టిక్ అంతం.. మా పంతం..

తిమ్మాపూర్,అక్టోబర్ 3 : దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాల్లో భాగంగా మండలంలోని వాగేశ్వరి ఇంజినీరింగ్ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులు ప్లాస్టిక్ నిషేధంపై ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ అంతమే మా పంతం అంటూ నినదించారు. సమీప దుకాణాల్లో ప్లాస్టిక్ కవర్లు వాడవద్దని, క్లాత్ బ్యాగులను అందజేశారు. ఎల్ఎండీ ఎస్ఐ వివేక్ ముఖ్య అతిథిగా పాల్గొని ర్యాలిని ప్రారంభించారు. కళాశాల సెక్రటరీ గండ్ర శ్రీనివాస్ రెడ్డి, జయింట్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ వినోద్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యాన్ని మరింత మెరుగుపరచాలి

కార్పొరేషన్, అక్టోబర్ 3 : నగరంలో పారిశుధ్యం పనులను మరింత మెరుగ్గా చేయాలని నగర కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ అన్నారు. నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో గురువారం పారిశుధ్య విభాగం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నగర శుభ్రతను మరింత మెరుగుపర్చేలా చర్యలు తీస్కోవాల న్నారు. అదనపు కమిషనర్ సువార్త, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు వెంకన్న, గట్టు శ్రీనివాస్, శ్రీధర్, నర్సోత్తం రెడ్డి, మహేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

జోనల్‌స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ పోటీలు

రాంనగర్ అక్టోబర్ 3 : కమిషనరేట్ కేంద్రంలో రాజన్నజోన్ - III(కరీంనగర్, మెదక్, సిరిసిల్ల, సిద్దిపేట, కామారెడ్డి) స్థాయిలో పోలీస్ అధికారులకు, సిబ్బందికి గురువారం వివిధ విభాగాల్లో కమిషనరేట్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ పోటీలు ని